www.bhadradrinews.com

# భద్రాద్రి న్యూస్

తెలుగు దినపత్రిక

Bhadradrinews Telugu Daily | ఆదివారం 6, సెప్టెంబర్, 2026

# అవినీతి...మోసం కేరాఫ్ కాంగ్రెస్ ప్రభుత్వం

- నయవంచన పాలన
- హామీలన్నీ గాలికొదిలేశారు
- టిఆర్ఎస్ ములుగు జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్ బాబు
- కాంగ్రెస్ పాలన వైఫల్యం ఎండగడుతూ వెంకటాపురంలో భారీ ర్యాలీ



2 లో..




**భద్రాద్రి న్యూస్ వెంకటాపురం :**

కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రజలు నయవంచనకు గురయ్యారని బి ఆర్ ఎస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు కాకుల మర్రి లక్ష్మణ బాబు విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో వచ్చి ఈ రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా పాలనా వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లి దిశగా టిఆర్ఎస్ కార్యక్రమాలు చేపట్టింది అందులో భాగంగానే వెంకటాపురం మండలంలో ఆ పార్టీ ఆధ్వర్యంలో జరిగిన భారీ మోటార్ సైకిల్ ర్యాలీలో ఆయన పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ హయాంలో అన్ని వర్గాల ప్రజలు అసంతృప్తితో ఉన్నారన్నారు. ఎన్నికల ముందు అధికారంలోకి వచ్చేందుకు ఇచ్చిన అనేక హామీలను నెరవేర్చడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు.

## ఖమ్మంలో కదం తొక్కిన బీఆర్ఎస్ యువత



8లో

పాల్గొన్న మాజీ ఎంపీ నామ, మాజీ మంత్రి పువ్వాడ

ఖమ్మంలో హోరెత్తిన బీఆర్ఎస్ యువత పోరుబాట

బీఆర్ఎస్ యువత పోరుబాట కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎంపీ నామ, మాజీ మంత్రి పువ్వాడ

ఖమ్మం, మధిర నియోజకవర్గాల్లో జరిగిన బీఆర్ఎస్ యువత పోరుబాట కార్యక్రమాల్లో మాజీ ఎంపీ నామ

సమాజంలోని అన్ని వర్గాల వారిని మోసం చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీది...

రైతుల ఖాతాల్లో లక్ష కోట్ల రూపాయలు వేసిన ఘనత కేసీఆర్‌కు దక్కుతుంది...

యువత, విద్యార్థి లోకాన్ని మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం

కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను సోషల్ మీడియా వేదికగా ప్రజల్లోకి తీసుకెళ్లాలి

జెన్ జీ యువత ఏకమై కాంగ్రెస్ ప్రభుత్వానికి గుణపాఠం చెప్పాలి

## జీవో నెంబర్ 97ను తక్షణమే రద్దు చేయాలి




2లో

పాలిటెక్నిక్ విద్యా వ్యవస్థను కాపాడాలి

నష్టం కలిగించే శక్తి పాలసీని స్వస్తి చెప్పండి

స్కిల్ వర్సిటీలో అనుసంధానాన్ని అడ్డుకుంటాం

సాంకేతిక విద్యారంగాన్ని నిర్వీర్యం చేస్తే సహించం

సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు

**కొత్తగూడెం అర్బన్ సెప్టెంబర్ 5 (భద్రాద్రిన్యూస్) :**

పాలిటెక్నిక్ విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేసే జీవో నెంబర్ 97ను ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు డిమాండ్ చేశారు. కొత్తగూడెం పట్టణ పరిధిలోని రుద్రంపూర్ పాలిటెక్నిక్ కళాశాలను యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీలో అనుసంధానం చేయాలనే నిర్ణయాన్ని నిరసిస్తూ కళాశాల అధ్యాపకులు, సిబ్బంది చేపట్టిన నిరసన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సాంకేతిక విద్యను అభ్యసిస్తున్న పేద, మధ్యతరగతి విద్యార్థుల భవిష్యత్తుకు భరోసా కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. సాంకేతిక విద్యా రంగాన్ని బలోపేతం చేయాల్సింది పోయి, వ్యవస్థను బలహీనపరిచేలా నిర్ణయాలు తీసుకోవడం తగదన్నారు. పాలిటెక్నిక్ కళాశాలలను స్కిల్ యూనివర్సిటీలో విలీనం చేసే ప్రతిపాదనను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# అవినీతి...మోసం కేరాఫ్ కాంగ్రెస్ ప్రభుత్వం







మొదటి పేజీ తరువాయి

అంతర్గత సంక్షోభాలు మాయ మాటలతో కాలాన్ని వెలదీస్తూ ప్రజల్ని మభ్యపెట్టేలా సాగుతున్న కాంగ్రెస్ ప్రభుత్వ పాలనపై రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు నిరసన వ్యక్తం చేస్తున్న పరిస్థితి నెలకొందన్నారు హామీలు నెరవేర్చే విషయంలో ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందని ఎద్దేవా చేశారు. తెలంగాణలో అన్ని వర్గాల ప్రజానీకం తిరిగి కేసీఆర్ ముఖ్యమంత్రి కావాలని కోరుకుంటున్నారని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను తుంగలో తొక్కిందని విషయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో భద్రాచలం నియోజకవర్గం మాజీ ఇంచార్జ్ మానే రామకృష్ణ సీనియర్ నాయకులు గొడవర్తి నరసింహమూర్తి మండల పార్టీ అధ్యక్షులు గంపా రాంబాబు టిఆర్ఎస్ నేతలు ముస్తఫా గడ్డం వివేక్ వేల్పురి లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు



## స్టెమ్‌స్పార్క్‌రెజొనెన్స్ స్కూల్ శ్రీనగర్‌లో గురుపూజోత్సవం





**ఖమ్మం ప్రతినిధి ,సెప్టెంబర్ 5 (భద్రాద్రిన్యూస్ ):**

స్థానిక శ్రీనగర్ రెజోనెన్స్ స్కూల్ లో ప్రముఖ తత్వవేత్త, భారతదేశ ద్వితీయ రాష్ట్రపతి శ్రీ సర్వేపల్లి రాధాకృష్ణన్ గారి జయంతి సందర్భంగా ఘనంగా టీచర్స్ డేని కన్నుల పండుగగా నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డైరెక్టర్ కొండా శ్రీధర్‌రావు డా.సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళ్ళు అర్పించారు. ఆదికాలం నుండి ఆధునిక కాలం వరకు ఉపాధ్యాయుని పట్ల గౌరవం పెరుగుతూనే ఉందనీ, కావున గురుతర బాధ్యతగా ప్రతి ఉపాధ్యాయుడు తమ బాధ్యతను నిస్వార్థంగా నిర్వర్తించాలనీ మరియు ప్రతీ విద్యార్థి తమ జీవితానికి మార్గదర్శకుడైన తమ గురువును మరువరాదని, గురువు పట్ల ఎంతో భక్తి శ్రద్ధలతో మెలగాలని ఆయన ఈ సంధర్భంగా చిన్నారులకు సందేశమిచ్చారు. రెజోనెన్స్ స్కూల్ శ్రీనగర్ విద్యార్థిని, విద్యార్థులను ఉత్తమ బావిభారత పౌరులుగా తీర్చిదిద్దడానికి దేశాభివృద్ధిలో ముందు వరుసలో నిలబెట్టడానికి మా అనుభవజ్ఞులైన ఉత్తమ ఉపాధ్యాయుల ద్వారా స్కూల్ యాజమాన్యం చక్కటి ప్రణాళికతో ముందుకు తీసుకెళ్తామని తెలియజేస్తూ అందరికి ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు స్కూల్ డైరెక్టర్ కొండా కృష్ణవేణి మాట్లాడుతూ ...సంస్కృతి, సంప్రదాయాలలో గురువుకు అత్యున్నత స్థానం ఉందని తెలిపారు. గొప్పతత్వ వేత్తగా పేరుపొంది భారత ప్రథమ పౌరుడిగా సేవలందించిన డా.సర్వేపల్లి రాధాకృష్ణన్ మనదేశంలోనే కాదు ప్రపంచదేశాలలో కూడా తన ప్రతిభను చాటి, భారతదేశం గొప్పతనాన్ని ప్రపంచానికి తెలియజేశాడంటూ, జ్ఞాన సమ్ము నిర్మాతలైనా ఉపాధ్యాయులందరికి అభినందలు మరియు శుభాకాంక్షలు తెలియజేశారు. రెజొనెన్స్ స్కూల్ శ్రీనగర్ యాజమాన్యం మరియు విద్యార్థులు టీచర్స్‌డే సందర్భంగా ఉపాధ్యాయిని ఉపాద్యాయులను ఎంతో గౌరవంతో సన్మానించి ఉపాధ్యాయ వృత్తి పట్ల అభిమానాన్ని చాటి ఉపాధ్యాయ బృందాన్ని ప్రోత్సహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు మరియు ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గోన్నారు.

## జీవో నెంబర్ 97ను తక్షణమే రద్దు చేయాలి

మొదటి పేజీ తరువాయి

విద్యార్థులకు శాపంగా మారే శక్తి పాలసీని రద్దు చేసి, సాంకేతిక రంగంలో మెరుగైన అవకాశాలు కల్పించాలని కోరారు. విద్యార్థుల న్యాయమైన సమస్యలపై అసెంబ్లీలోనూ గళమెత్తుతామని, జీవో ఉపసంహరణ వరకు పోరాటాలకు అండగా ఉంటామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో సలిగంటి శ్రీనివాస్, ఎస్ కే ఫహీమ్ దాదా, వర్క అజిత్, తోట రాజు, ఖయ్యూమ్, రవికిరణ్, సలిగంటి నవీన్, వాడి కనకరాజు, ముత్యాల వినయ్, జావీద్, కాశి, కొయ్యడ రవి, సృజన్, సంజయ్ తదితరులు పాల్గొన్నారు.

## మలేషియాలో నిర్మాణ రంగంలో ఉద్యోగ అవకాశాలు

### జిల్లా ఉపాధి కల్పన అధికారిణి మాధవి

**ఖమ్మం ప్రతినిధి , సెప్టెంబర్– 05 (భద్రాద్రిన్యూస్ ):–**

తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్ పవర్ కంపెనీ లిమిటెడ్ ద్వారా తెలంగాణకు చెందిన అర్హత కలిగిన నైపుణ్యం, అర్ధ నైపుణ్యం కలిగిన కార్మికులకు మలేషియాలో నిర్మాణ రంగంలో ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పన అధికారిణి ఎన్. మాధవి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మలేషియాలో నిర్మాణ రంగంలో వివిధ ఉద్యోగ విభాగాల్లో ఉపాధి అవకాశాలు అందుబాటులో ఉన్నాయని, ఖమ్మం జిల్లాకు చెందిన అర్హత కలిగిన అభ్యర్థులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు. నిర్మాణ రంగంలో హెవీ వర్క్, పైప్ వెల్డర్, స్టీల్ వర్క్, కాంక్రీట్ పనులు, ఎక్స్కవేటర్, బ్యాక్‌హో ఆపరేటర్ వంటి ఉద్యోగ విభాగాల్లో అవకాశాలు ఉన్నాయని తెలిపారు.

హెవీ వర్క్ ఉద్యోగాలకు కష్టతరమైన, ప్రమాదకరమైన, క్లిష్టమైన పనులు చేయగల సామర్థ్యం కలిగి ఉండాలని పేర్కొన్నారు. పైప్ వెల్డర్ ఉద్యోగానికి ఆమోదించబడిన వెల్డింగ్ పద్ధతుల ద్వారా పైపులను వెల్డింగ్ చేయగల నైపుణ్యం ఉండాలని, స్టీల్ వర్క్, కాంక్రీట్ పనులకు రీబార్‌ను కట్ చేయడం, బెండ్ చేయడం, ఫిక్స్ చేయడం వంటి పనుల్లో నైపుణ్యం అవసరమని పేర్కొన్నారు. ఎక్స్కవేటర్, బ్యాక్‌హో ఆపరేటర్ ఉద్యోగానికి తవ్వకం, ట్రెంచింగ్, భూమి పనులను నిర్వహించగల నైపుణ్యం ఉండాలని తెలిపారు. అభ్యర్థుల విద్యార్హత ఉద్యోగానికి అనుగుణంగా పదవ తరగతి, ఇంటర్, డిప్లొమా లేదా ఐటీఐ ఉత్తీర్ణతగా ఉండాలని పేర్కొన్నారు. వయోపరిమితి 20 నుంచి 35 సంవత్సరాల మధ్య ఉండాలని తెలిపారు. ఫ్రెషర్స్‌తో పాటు అనుభవం ఉన్న అభ్యర్థులు కూడా దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు. ఫ్రెషర్స్‌కు నెలకు సుమారు 1,700 మలేషియా రింగిట్‌లు, భారత కరెన్సీలో సుమారు రూ. 40,298 వరకు జీతం లభిస్తుందని తెలిపారు. అనుభవం ఉన్న అభ్యర్థులకు నెలకు 1,800 నుంచి 2,000 మలేషియా రింగిట్‌లు, భారత కరెన్సీలో సుమారు రూ.42,668 నుంచి రూ.47,409 వరకు జీతం లభిస్తుందని పేర్కొన్నారు. తెలంగాణకు చెందిన ఆసక్తి, అర్హత కలిగిన అభ్యర్థులు సురక్షితమైన, చట్టబద్ధమైన వలస మార్గాల ద్వారా అంతర్జాతీయ ఉపాధి అవకాశాల కోసం తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్పవర్ కంపెనీ లిమిటెడ్ ద్వారా నమోదు చేసుకోవాలని జిల్లా ఉపాధి కల్పన అధికారిణి ఎన్. మాధవి సూచించారు. మరిన్ని వివరాల కోసం తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్పవర్ కంపెనీ లిమిటెడ్ అధికారిక వెబ్‌సైట్ షిష్.శీఎషీవ్.వశ్రీఖఅస్త్రుఖఖు.స్త్రఅజ.ఱఅ ను సందర్శించాలని లేదా 08035524946 నంబర్ నందు సంప్రదించాలని తెలిపారు. అర్హత కలిగిన అభ్యర్థులు ఈ విదేశీ ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని ఉపాధి కల్పన అధికారిణి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# గురువే విద్యార్థి భవిష్యత్తుకు శిల్పి..







**భారతీ విద్యానికేతన్‌లో ఘనంగా గురుపూజోత్సవం..**
**ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సన్మానం..**
**భద్రాద్రి న్యూస్ వెంకటాపురం.**

వెంకటాపురం మండల కేంద్రంలోని భారతీ విద్యానికేతన్ హైస్కూల్‌లో గురుపూజోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ బెజ్జెన సుజాత మాట్లాడుతూ.. విద్యార్థుల జీవితాలను తీర్చిదిద్దడంలో గురువుల పాత్ర అత్యంత కీలకమని, గురువులను దైవంతో సమానంగా గౌరవించాలని సూచించారు. విద్యార్థులకు కేవలం విద్యాబోధనే కాకుండా క్రమశిక్షణ, విలువలు, ఉన్నత లక్ష్యాల వైపు నడిపించే బాధ్యత కూడా గురువులదేనని పేర్కొన్నారు.

ఇటీవల మృతి చెందిన రూపా రెడ్డి స్కూల్స్ ఉపాధ్యాయురాలు రూప మృతికి సంతాపం వ్యక్తం చేస్తూ విద్యార్థులు, ఉపాధ్యాయులు రెండు నిమిషాలు మౌనం పాటించి ఘనంగా నివాళులర్పించారు.

ములుగు జిల్లా టిఆర్ఎస్ ఏం ఎస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డుల్లో గత సంవత్సరం, ఈ సంవత్సరం తమ పాఠశాలకు చెందిన ముగ్గురు ఉపాధ్యాయులు పురస్కారాలు అందుకోవడం పాఠశాలకు గర్వకారణమని ప్రిన్సిపాల్ సుజాత తెలిపారు. అవార్డు గ్రహీతలను ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘనంగా శాలువాలతో సన్మానించారు.




ఈ సందర్భంగా అవార్డు గ్రహీతలు మాట్లాడుతూ.. పురస్కారాలు తమపై మరింత బాధ్యతను పెంచాయని, విద్యార్థుల ప్రతిభను వెలికితీసి వారి ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసేందుకు మరింత అంకితభావంతో పనిచేస్తామని తెలిపారు.

గురువుల సేవలను కొనియాడుతూ విద్యార్థులు నిర్వహించిన కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. పాఠశాల ఆవరణలో గురుపూజోత్సవ వేడుకలు ఉత్సాహభరిత వాతావరణంలో జరిగాయి. కార్యక్రమంలో విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి డిపార్ట్‌మెంటల్ క్రీడలు ప్రారంభం






**కొత్తగూడెం సింగరేణి, సెప్టెంబర్ 5 (భద్రాద్రి న్యూస్):–**
సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ కార్పొరేట్ ఏరియా వర్క్ పీపుల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ (డబ్ల్యూ.పి.ఎస్ ౘ జి) ఆధ్వర్యంలో 2026––27 వార్షిక డిపార్ట్‌మెంటల్ క్రీడలు శనివారం కొత్తగూడెం సీఈఆర్ క్లబ్‌లో ఘనంగా ప్రారంభమయ్యాయి. ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జీఎం (పర్సనల్), వెల్ఫేర్, సీఎస్ఆర్ ౘ సెక్యూరిటీ కే. అజయ్ కుమార్ హాజరై క్రీడలను ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణి సంస్థ క్రీడలను ఎంతో ప్రోత్సహిస్తోందని తెలిపారు. క్రీడలు ఉద్యోగుల్లో శారీరక దృఢత్వంతో పాటు ఆరోగ్యాన్ని పెంపొందించడంలో కీలకపాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. ఉద్యోగులు విధి నిర్వహణతో పాటు క్రీడల్లోనూ ఆసక్తి చూపడం అభినందనీయమన్నారు. క్రీడలను ప్రోత్సహించేందుకు సంస్థ ప్రత్యేకంగా బడ్జెట్ కేటాయిస్తోందని తెలిపారు.

పోటీల్లో పాల్గొనే క్రీడాకారులు ఫిట్‌నెస్‌ను కాపాడుకుంటూ నిరంతరం సాధన చేయాలని, పతకాలు సాధించాలనే దృఢ సంకల్పంతో కోల్‌ఇండియా స్థాయి పోటీల్లో పాల్గొని సింగరేణికి మరిన్ని పతకాలు సాధించాలని ఆయన ఆకాంక్షించారు.

**హెడ్‌ఆఫీస్ జట్టు విజయం**

క్రీడల్లో భాగంగా తొలి పోటీగా హెడ్‌ఆఫీస్, ఎస్అండ్‌పీసీ డిపార్ట్‌మెంట్ జట్ల మధ్య బాస్కెట్‌బాల్ మ్యాచ్ నిర్వహించారు. ఈ పోటీలో హెడ్‌ఆఫీస్ జట్టు విజయం సాధించింది. కార్యక్రమంలో డీజీఎం (పర్సనల్ వెల్ఫేర్) బి. శివ కేశవరావు, గుర్తింపు సంఘం (ఏఐటీయూసీ) బ్రాంచ్ సెక్రటరీ ఎస్.వి. రమణమూర్తి, ప్రాతినిధ్య సంఘం (ఐఎన్‌టీయూసీ) కార్పొరేట్ వైస్ ప్రెసిడెంట్ ఎస్. పితాంబరరావు, కార్పొరేట్ సీఎంఓఏఐ జాయింట్ సెక్రటరీ కె. కమలాకర్, డీవైపీఎం వి. అనిల్ కుమార్, డీవైపీఎం ౘ హానరరీ సెక్రటరీ కె. సునీల్ కుమార్, స్పోర్ట్స్ సూపర్‌వైజర్ ఎం.సి. పోస్‌నెట్, వెల్ఫేర్ పీఏ కె. వరప్రసాదరావు, స్పోర్ట్స్ కో–ఆర్డినేటర్ సి.హెచ్. రమేష్, బాస్కెట్‌బాల్ కెప్టెన్ అరుణ్‌తో పాటు క్రీడాకారులు పాల్గొన్నారు.

## మేధావులను తయారు చేసే యోధులు ఉపాధ్యాయులు

**విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో గురువుల పాత్ర కీలకం**
**భద్రాద్రి న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం :**

విద్యార్థులకు పాఠ్యాంశాలతో పాటు క్రమశిక్షణ, విలువలు, సామాజిక బాధ్యతలను నేర్పిస్తూ వారి భవిష్యత్తుకు బాటలు వేసే ఉపాధ్యాయులు నిజమైన యోధులని కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. గురుపూజోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక కొత్తగూడెం క్లబ్ లో నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గురుపూజోత్సవాన్ని పురస్కరించుకుని ఉపాధ్యాయుల సేవలను కొనియాడారు. తరగతి గదుల్లో విద్యార్థుల ప్రతిభను గుర్తించి, వారిలోని సృజనాత్మకతను వెలికితీసి ఉన్నత శిఖరాలకు చేర్చడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమన్నారు. ఒక మంచి ఉపాధ్యాయుడి బోధన విద్యార్థి



జీవితాన్నే మార్చగలదని పేర్కొన్నారు. సమాజ అభివృద్ధికి అవసరమైన మేధావులు, శాస్త్రవేత్తలు, అధికారులు, నాయకులు, వివిధ రంగాల నిపుణులను తీర్చిదిద్దేది గురువులేనని అన్నారు. అందుకే ఉపాధ్యాయుల సేవలను గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యతగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ సిరిపురపు లలిత కుమారి, గ్రంథాలయ చైర్మన్ పసుపులేటి వీరబాబు, సీఈఓ నాగలక్ష్మి ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# ఇదేం దుస్థితి.. ఇంతేనా బాలికల పరిస్థితి

**బాత్రూం సమస్యలతో అగచాట్లు**
**ముత్తారం పాఠశాలలో దారుణం దయనీయం**
**ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి టి.ఎల్. రవి**



**భద్రాద్రి న్యూస్ వాజేడు :**



వాజేడు మండలం ముత్తారం కాలనీలోని ఎంపీపీఎస్ ముత్తారం పాఠశాలలో బాత్రూముల సౌకర్యం పూర్తిస్థాయిలో లేకపోవడంతో విద్యార్థులు కాల కృత్యాలు తీర్చుకోవడంలో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఎస్ఎఫ్ఐ ములుగు జిల్లా కార్యదర్శి టి.ఎల్. రవి తెలిపారు. బాత్రూముల సౌకర్యం సరిగా లేకపోవడంతో విద్యార్థులు అత్యవసర అవసరాల కోసం పాఠశాల ఆవరణం బయటకు బహిర్భూమికి వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. చిన్నారులు పాఠశాల బయటకు వెళ్లడం వల్ల వారి భద్రతకు ముప్పు ఏర్పడే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ముఖ్యంగా చిన్న వయస్సు విద్యార్థులు, బాలికల భద్రత విషయంలో అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరారు. విద్యార్థుల ఆరోగ్యం, పరిశుభ్రతతో పాటు వారి భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాల్సిన బాధ్యత ప్రభుత్వ, విద్యాశాఖ అధికారులపై ఉందన్నారు. పాఠశాల సమయంలో విద్యార్థులు బయటకు వెళ్లాల్సిన పరిస్థితి ఉండటం తీవ్ర నిర్లక్ష్యమని పేర్కొన్నారు. సంబంధిత అధికారులు వెంటనే పాఠశాలను సందర్శించి, విద్యార్థులకు అవసరమైన బాత్రూముల సౌకర్యాన్ని పూర్తిస్థాయిలో కల్పించి, వారి భద్రతకు ఎలాంటి ప్రమాదం లేకుండా చర్యలు చేపట్టాలని టి.ఎల్. రవి డిమాండ్ చేశారు.

# ఘనంగా గురుపూజోత్సవ వేడుకలు

భద్రాద్రి కొత్తగూడెం ములుగు జిల్లా వ్యాప్తంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు . గురువులను సన్మానించుకోవడం ఉత్తమ ఉపాధ్యాయులకు పురస్కారాలు వంటి కార్యక్రమాలతో గురుపూజోత్సవ కార్యక్రమాలు పండగ వాతావరణం సాగాయి




























# 1000 రోజుల కాంగ్రెస్ ప్రభుత్వ మోసపూరిత వైఖరిపై పోరుబాట

**బిఆర్ఎస్ విద్యార్థి, యువజన విభాగాల ఆధ్వర్యంలో భద్రాచలంలో నిరసన కార్యక్రమాలు.**

**భద్రాద్రి న్యూస్ భద్రాచలం**

అధికారంలోకి వచ్చి ఇన్ని నెలలైనా ఏ ఒక్క ప్రాథమిక హామీని నెరవేర్చకుండా యువత భవిష్యత్తుతో బంతిలాట ఆడుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజావ్యతిరేక విద్యా విధానాలపై, నిరుద్యోగ వ్యతిరేక నిర్ణయాలపై బిఆర్ఎస్ విద్యార్థి విభాగం,యువజన విభాగం సంయుక్త ఆధ్వర్యంలో శనివారం రాష్ట్రవ్యాప్తంగా ధర్నాలు, ఆందోళన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా బిఆర్ఎస్ విద్యార్థి, యువజన విభాగాలు డిమాండ్ చేస్తున్న ప్రధానాంశాల విశ్లేషణాత్మక వివరాలు.

**జీవో నెంబర్ 79ని తక్షణమే ఉపసంహరించుకోవాలి:**

కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో నెంబర్ 79 విద్యా రంగంలో తీవ్రమైన కుదుపులకు కారణమవుతోంది. నిరుద్యోగ యువతకు, విద్యార్థులకు ఆశాజనకంగా ఉండాల్సిన ప్రభుత్వ యంత్రాంగం, ఈ జీవో ద్వారా వారి అవకాశాలను దెబ్బతీస్తోంది. జీవో 79 లోని గందరగోళ నియమాలు నిరుద్యోగుల అర్హతలను కాలరాస్తూ, వారి భవిష్యత్తును అంధకారంలోకి నెడుతున్నాయి. విద్యార్థి, నిరుద్యోగ సమాజానికి శాపంగా మారిన జీవో 79ని ప్రభుత్వం ఎలాంటి షరతులు లేకుండా వెంటనే రద్దు చేయాలి.

**ప్రభుత్వ పాఠశాలల మూసివేత ప్రక్రియను తక్షణమే విరమించాలి:**

విలీనం, రేషనలైజేషన్ అనే నెపంతో రాష్ట్రవ్యాప్తంగా వందలాది ప్రభుత్వ పాఠశాలలను మూసివేయడానికి కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర పన్నుతోంది. గ్రామీణ, పేద, బహుజన వర్గాల పిల్లలకు ఉచిత నాణ్యమైన విద్యను దూరం చేసే విధంగా పాఠశాలలను మూసివేయడం లేదా దూరప్రాంత పాఠశాలల్లో విలీనం చేయడం అత్యంత దారుణం. పాఠశాలల్లో మౌలిక వసతులు పెంచడం విడిచిపెట్టి, మూసివేత దిశగా అడుగులు వేయడం విద్యావ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేయడమే. ఈ నిర్ణయాన్ని ప్రభుత్వం తక్షణమే వెనక్కి తీసుకోకపోతే ప్రతి పాఠశాల ముందు ఆందోళన చేపడతాం.

**నిరుద్యోగులకు ఇచ్చిన హామీల అమలు మరియు నోటిఫికేషన్ల విడుదల:**



అధికారంలోకి రాగానే ఏడాదికి 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని, ఉద్యోగ క్యాలెండర్ విడుదల చేస్తామని, ఉద్యోగం వచ్చేవరకు నెలకు రూ. 4,000 నిరుద్యోగ భృతి అందిస్తామని చెప్పిన కాంగ్రెస్ పార్టీ, నేడు ఆ మాటలన్నింటినీ గాలికి వదిలేసింది. టీఎస్‌పీఎస్సీ (ట్రూరాజ)ని ప్రక్షాళన చేస్తామని చెప్పి మరింత గందరగోళంలోకి నెట్టారు. జాబ్ క్యాలెండర్ అమలు లేదు, కొత్త ఉద్యోగ ప్రకటనలు లేవు. గ్రూప్-1, గ్రూప్-2, గ్రూప్-3, గ్రూప్-4, డిఎస్సీ, గురుకుల నియామకాల విషయంలో స్పష్టత లేకుండా నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడుతున్నారు. తక్షణమే అన్ని ఖాళీలను గుర్తించి మెగా నోటిఫికేషన్లు విడుదల చేయాలి.

**విద్యావ్యవస్థలో పేరుకుపోయిన సమస్యల పరిష్కారం:**

గత కొన్ని నెలలుగా విద్యాసంస్థలు, ప్రభుత్వ హాస్టళ్లు తీవ్ర నిర్లక్ష్యానికి గురవుతున్నాయి. కళాశాల విద్యార్థులకు అందించాల్సిన ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్‌షిప్ నిధులను ప్రభుత్వం నిలిపివేయడంతో లక్షలాది మంది విద్యార్థుల చదువులు అర్ధాంతరంగా ఆగిపోయే పరిస్థితి దాపురించింది. సంక్షేమ వసతి గృహాల్లో (హాస్టళ్లలో) సరైన భోజనం లేక, పురుగుల అన్నం తింటూ, కలుషిత నీరు తాగి విద్యార్థులు రోగాల బారిన పడుతున్నారు. హాస్టళ్లకు మౌలిక వసతులు కల్పించి, విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలి.

కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికైనా కళ్ళు తెరిచి, విద్యార్థులు మరియు నిరుద్యోగ యువతకు ఇచ్చిన ప్రతి హామీని తక్షణమే నెరవేర్చాలి. లేనిపక్షంలో ఈ నిరసన జ్వాలలను రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గం, గ్రామానికి విస్తరించి, ప్రభుత్వాన్ని గద్దె దించే వరకు బిఆర్ఎస్ విద్యార్థి, యువజన విభాగాల ఆధ్వర్యంలో పోరాటాన్ని కొనసాగిస్తామని హెచ్చరిస్తున్నాం. ఈ నిరసన కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థి, యువజన నాయకులు కీసరి యువరాజు, కొలిపాక శివ, ూని ఖాదర్, రేపాక రోహిత్, కౌశిక్, మారుతీ, కమల్ తదితరులు ఉన్నారు.

# నిరుపేద కుటుంబానికి 25 కేజీల బియ్యం అందజేసిన టీఆర్‌పీ జిల్లా అధ్యక్షుడు రవి పటేల్





**భద్రాద్రి న్యూస్ భూపాలపల్లి**

మొగుళ్లపల్లి మండలంలోని మేదరమెట్ల గ్రామానికి చెందిన కట్ల రాములు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న తెలంగాణ రాజ్యాధికార పార్టీ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు రవి పటేల్ వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా మృతుడు కట్ల రాములు కుటుంబ పరిస్థితిని తెలుసుకున్న రవి పటేల్, వారు నిరుపేద కుటుంబం కావడంతో తక్షణ సహాయంగా 25 కేజీల బియ్యాన్ని అందజేశారు. భవిష్యత్తులో కూడా కట్ల రాములు కుటుంబానికి తెలంగాణ రాజ్యాధికార పార్టీ అండగా ఉంటుందని ఆయన భరోసా ఇచ్చారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి, మృతుడి కుటుంబానికి పార్టీ తరఫున ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమాన్ని గ్రామ టీఆర్‌పీ పార్టీ నాయకుడు గుణికంటి విష్ణు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీఆర్‌పీ నాయకులు సాధు మల్లన్న ముదిరాజ్, రాంబాబు, రాజేందర్ రాజేష్, రవికుమార్, రాకేష్ బాలవేణి శ్రీనివాస్ మంద నరేష్ కొడాలి కుమారస్వామి కట్ల స్వామి కట్ల రాజయ్య గొల్ల మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్య నాయకుల ఆత్మీయ సమావేశం నిర్వహించిన కాంగ్రెస్

**భద్రాద్రి,న్యూస్ బూర్గంపాడు**



బూర్గంపహాడ్ మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల ఆత్మీయ సమావేశం ఆయా పార్టీ మండల అధ్యక్షులు పూలపెల్లి సుధాకర్ రెడ్డి గారి అధ్యక్షతన లక్ష్మీపురం గ్రామం నందు శనివారం జరిగింది. ఈ సందర్భంగా.... మండల స్థాయిలో పార్టీ బలోపేతం, పార్టీ పునర్నిర్మాణము దిశగా అడుగులు వేయాలని, అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరి 1000 రోజుల ప్రజాపాలన అందిస్తూ ప్రతి గ్రామానికి, ప్రతి ఇంటికి పలు అభివృద్ధి, ప్రజా సంక్షేమ కార్యక్రమాలను శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు సారథ్యంలో.అమలు చేస్తున్నందున అ సంక్షేమ కార్యక్రమాలను ప్రజాక్షేత్రంలోకి తీసుకొని పోవాలని నిర్ణయించారు. నియోజకవర్గభివృద్ధి కోసం అహర్నిశలు పాటుబడుతూ ప్రభుత్వంలోని మంత్రులు, ఇతర పెద్దలందరితో పలు దఫాలుగా చర్చించి వందల కోట్ల రూపాయలను నిధులు రూపంలో తీసుకొస్తున్న మన ఎమ్మెల్యే పాయం అడుగుజాడల్లో గ్రామాల వారీగా పార్టీ బలోపేతం అలాగే పార్టీని సమన్వయంగా ముందుకు తీసుకొని పోయేలా ప్రతిఒక్కరూ కృషిచేయాలని తీర్మానించారు. రాబోయే రోజుల్లో జరిగే స్థానిక సొసైటి, మార్కెట్ కమిటీ, ఎంపిటీసీ జడ్పీటీసీ ఎన్నికల్లో సైతం కాంగ్రెస్ పార్టీ ఆధిపత్యాన్ని ప్రదర్శించేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని బూర్గంపహాడ్ మండల మాజీ సొసైటి చైర్మన్ శ్రీ పోతిరెడ్డి వెంకటేశ్వర రెడ్డి దిశా నిర్దేశం చేశారు ఈ కార్యక్రమంలో..... పలు గ్రామాల గౌరవ సర్పంచ్'లు, ఆత్మ కమిటీ ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యవర్గ నాయకులు, గ్రామ కమిటీల నాయకులు,ఆయాపార్టీ సీనియర్ నేతలు మాజీ ప్రజాప్రతినిధులు, యువజన కాంగ్రెస్ నాయకులు, సోషల్ మీడియా ప్రతినిధులు, ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...!!

# నిరాశ్రయులైన ఆదివాసీ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

**గొండ్వానా సంక్షేమ పరిషత్, మరియు ఆదివాసీ సర్పంచుల ఆధ్వర్యంలో తాసిల్దార్ కు వినతి.**



**వెంకటాపురం, భద్రాద్రి న్యూస్ సెప్టెంబర్ 5:**

ములుగు జిల్లా వెంకటాపురం మండలం నూగూరు కాలనీకి చెందిన ఆదివాసీ మడకం నాగేశ్వరరావు కర్రగుట్టల సమీపంలో కంక బొంగుల కోసం వెళ్లగా ప్రెజర్ బాంబు పేలి మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ ఘటన బుధవారం చోటుచేసుకుంది. దీంతో నిరాశ్రయులైన ఆ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతూ గురువారం వెంకటాపురం తాసిల్దార్ వేణుగోపాల్ కు గొండ్వానా సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జీఎస్పీ కన్వీనర్ సొంది వీరయ్య మాట్లాడుతూ.. ఆదివాసీల జీవనం అడవితో ముడిపడి ఉందని, ఆపరేషన్ కగార్ పేరుతో అడవిలో అమర్చిన ప్రెజర్ బాంబులను తొలగించకుండా నిర్లక్ష్యం వహించడం వల్లే ఈ ప్రమాదం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. అడవిలో మిగిలిన బాంబులను వెంటనే తొలగించి, బాధిత కుటుంబానికి తక్షణ ఆర్థిక సాయం, పరిహారం అందించి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పూనెం సాయి, జిల్లా అధ్యక్షుడు పూనెం ప్రతాప్, రాష్ట్ర నాయకులు ఇర్పా గోపాల్, వెంకటాపురం మేజర్ సర్పంచ్ తాటి సరస్వతి, నూగూరు సర్పంచ్ పునెం రవి, మర్రిగూడెం సర్పంచ్ సోడే మల్లయ్య, గుమ్మడిదొడ్డి సర్పంచ్ సోయం శ్రీనివాస్, మాజీ సర్పంచులు మడకం కృష్ణ, సోడే రమేష్, ఆదివాసీ నాయకులు పాల్గొన్నారు.

# హైదరాబాద్--ఖమ్మం ప్రయాణికులకు శుభవార్త

**నగరంలో కొత్తగా 11 బోర్డింగ్ పాయింట్లు ఏర్పాటు**

**ఖమ్మం ప్రతినిధి , సెప్టెంబర్ 5 (భద్రాద్రి న్యూస్):**

హైదరాబాద్ నుంచి ఖమ్మం ప్రయాణించే ప్రయాణికుల సౌకర్యార్థం నగరంలోని పలు ప్రాంతాల్లో కొత్తగా బోర్డింగ్ పాయింట్లను ఏర్పాటు చేసినట్లు ఆర్టీసీ అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. ప్రయాణికులు ముందుగా రిజర్వేషన్ చేసుకుని తమకు అనుకూలమైన బోర్డింగ్ పాయింట్ వద్ద బస్సు ఎక్కే అవకాశం కల్పించినట్లు పేర్కొన్నారు. ఎంజీబీఎస్ బస్‌స్టేషన్ నుంచి ఖమ్మం వెళ్లే బస్సులకు ఏర్పాటు చేసిన బోర్డింగ్ పాయింట్లు: ఎంజీబీఎస్ ,నల్గొండ క్రాస్ రోడ్,కొత్తపేట క్రాస్ రోడ్ అష్టలక్ష్మి టెంపుల్, ఎల్బి నగర్ మెట్రో పిల్లర్ నంబర్ 1665,పనామ,హయత్‌నగర్,పెద్ద అంబర్‌పేట్,రామోజీ ఫిల్మ్ సిటీ, ఓ ఆర్ ఆర్ ఎగ్జిట్ -- సంపూర్ణ హోటల్,అబ్దుల్లాపూర్‌మెట్ ప్రయాణికులు ఈ కొత్త సౌకర్యాన్ని గమనించి, తమకు అనుకూలమైన బోర్డింగ్ పాయింట్‌ను వినియోగించుకుని ఆర్టీసీ బస్సుల్లో సౌకర్యవంతంగా ప్రయాణించాలని అధికారులు కోరారు.

# వినాయక చవితి వేడుకల్లో విద్యుత్ భద్రతే అత్యంత ప్రాధాన్యత : లిఎస్ఈ బి .బిక్షపతి



**భద్రాద్రి న్యూస్ ములుగు జిల్లా**

గణేష్ మండపాలు, నిమజ్జన మార్గాల్లో ప్రత్యేక తనిఖీలు, విద్యుత్ ప్రమాదాల నివారణకు ముందస్తు చర్యలు తీసుకుంటున్నామని ములుగు సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ బి.బిక్షపతి స్పష్టం చేశారు. ఈ నెల 14న వినాయక చవితి పండుగ సందర్భంగా గణేష్ మండపాల ఏర్పాటు, విద్యుత్ అలంకరణలు, విగ్రహాల తరలింపు, నిమజ్జనం సమయంలో ఎలాంటి విద్యుత్ ప్రమాదాలు చోటుచేసుకోకుండా ప్రజలు, భక్తులు, మండప నిర్వాహకులు, విద్యుత్ ఉద్యోగులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. “పండుగ వేడుకల్లో ఆనందం ఎంత ముఖ్యమో, ప్రతి ఒక్కరి ప్రాణ భద్రత అంతకంటే ముఖ్యం. ఒక చిన్న నిర్లక్ష్యం కూడా ప్రాణాంతకంగా మారే అవకాశం ఉన్నందున విద్యుత్ భద్రత విషయంలో అప్రమత్తంగా ఉండాలి” అని ఎస్ఈ స్పష్టం చేశారు.

### నిమజ్జన మార్గాల్లో విద్యుత్ సిబ్బందికి ప్రత్యేక సూచనలు

విగ్రహాల ఎత్తు, ట్రక్కులు, క్రేన్ల ఎత్తును దృష్టిలో ఉంచుకుని నిమజ్జన మార్గాలను విద్యుత్ సిబ్బంది ముందుగానే క్షేత్రస్థాయిలో పరిశీలించాలని అన్నారు.

మార్గంలోని విద్యుత్ లైన్లు, స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్లు, ఇతర విద్యుత్ పరికరాలను తనిఖీ చేయాలి.

ప్రమాదకరంగా లేదా తక్కువ ఎత్తులో ఉన్న విద్యుత్ లైన్లను గుర్తించి అవసరమైన సాంకేతిక చర్యలు చేపట్టాలి.

నిమజ్జన మార్గాల్లో మార్గాల పరిశీలన పూర్తి చేసి, సంబంధిత అధికారుల ద్వారా ముందస్తుగా ధృవీకరించాలి.

క్రేన్లు, భారీ వాహనాలు, ఎత్తైన విగ్రహాలు విద్యుత్ లైన్లకు తగలకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలి.

### ప్రజలకు, మండపం నిర్వహులకు పలు సూచనలు.

విద్యుత్ లైన్లకు దగ్గరగా గణేష్ విగ్రహాలు, క్రేన్లు, మెటల్ ఫ్రేములు లేదా ఇతర అలంకరణ సామగ్రిని తీసుకెళ్లడం ప్రమాదకరమని, జాగ్రత్తగా, దూరంగా తీసుకువెళ్లాలని కోరుతున్నారు. విద్యుత్ తీగను నేరుగా తాకకపోయినా దగ్గరగా వెళ్లడం వల్ల విద్యుత్ ప్రసరణ/ఇండక్షన్ కారణంగా ప్రమాదం సంభవించే అవకాశం ఉంది. కాబట్టి విద్యుత్ లైన్లకు సురక్షిత దూరం పాటించడం తప్పనిసరి. మండపాలు, నిమజ్జన మార్గాలు, ప్రధాన రహదారుల్లో ప్రజల రాకపోకలు ఎక్కువగా ఉంటాయి. ఈ సమయంలో ఎక్కడైనా తెగిపోయిన విద్యుత్ తీగలు , లూజ్ లైన్లు,విద్యుత్ స్తంభాలు, ప్రమాదకర పరిస్థితులు కనిపిస్తే ప్రజలు వాటిని తాకకూడదు. వెంటనే 1912 టోల్‌ఫ్రీ నంబర్‌కు సమాచారం అందించాలని కోరుతున్నారు. గణేష్ మండపాల నిర్వాహకులు విద్యుత్ అలంకరణలు ఏర్పాటు చేసేటప్పుడు తప్పనిసరిగా భద్రతా ప్రమాణాలను పాటించాలని చెప్పారు.

విద్యుత్ కనెక్షన్‌ను అధికారిక విద్యుత్ సిబ్బంది ద్వారానే పొందాలి.

నాణ్యమైన, ISI మార్క్ కలిగిన వైర్లు, పరికరాలను మాత్రమే ఉపయోగించాలి.

సరైన సామర్థ్యం కలిగిన వీజదీ/రక్షణ పరికరాలను ఏర్పాటు చేసుకోవాలి.

జాయింట్లు, దెబ్బతిన్న వైర్లు, టేప్‌తో తాత్కాలికంగా చేసిన కనెక్షన్లను ఉపయోగించరాదు.

విద్యుత్ వైరింగ్‌ను నీరు, తేమకు దూరంగా ఉంచాలి.

వర్షం పడినప్పుడు తడిసిన వైర్లు, స్విచ్‌లు, విద్యుత్ పరికరాలను తాకరాదు.

పిల్లలను విద్యుత్ స్తంభాలు, వైర్లు, విద్యుత్ పరికరాలకు దూరంగా ఉంచాలి.

మండపాల వద్ద మెటల్ నిర్మాణాలు విద్యుత్ లైన్లకు దగ్గరగా ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలి.

### కేబుల్ వైర్లపై ప్రత్యేక దృష్టి

టీవీ, ఇంటర్నెట్ తదితర కేబుల్ వైర్లు విద్యుత్ స్తంభాలపై చిందరవందరగా లేదా తక్కువ ఎత్తులో వేలాడుతూ ఉండకుండా సంబంధిత కేబుల్ ఆపరేటర్లు, ఇంటర్నెట్ సర్వీస్ ప్రొవైడర్లతో సమన్వయం చేసుకుని అవసరమైన చర్యలు చేపట్టాలని అన్నారు. పండుగ రద్దీ ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో ఇలాంటి వైర్లను ప్రత్యేకంగా తనిఖీ చేసి ప్రమాదకర పరిస్థితులను తొలగించాలని సూచించారు.

### విద్యుత్ భద్రత , ప్రతి ఒక్కరి బాధ్యత

విద్యుత్ భద్రతా నియమాలు పాటిస్తూ, టీజీఎస్పీడీసీఎల్ కు సహకరించి వినాయక చవితి వేడుకలను భక్తిశ్రద్ధలతో, ఆనందంగా, ముఖ్యంగా ఎలాంటి విద్యుత్ ప్రమాదాలు లేకుండా సురక్షితంగా నిర్వహించుకోవాలని ప్రజలకు ఎస్ఈ విజ్ఞప్తి చేశారు.

# మహిళా సాధికారతతోనే సమాజ వికాసం ..





**46వ డివిజన్లో కుట్టుమిషన్ శిక్షణ సర్టిఫికెట్ల పంపిణీ చేసిన మాజీ కార్పొరేటర్ కన్నం వైష్ణవి ప్రసన్న కృష్ణ**

**ఖమ్మం ప్రతినిధి, సెప్టెంబర్ 5 (భద్రాద్రిన్యూస్ ):-**

స్థానిక జుబ్లీ క్లబ్‌లో 38 మంది మహిళలకు ఉచిత కుట్టు శిక్షణ సర్టిఫికెట్ల పంపిణీ -- మహిళా సాధికారతతోనే సమాజ వికాసం అన్న మాజీ కార్పొరేటర్ కన్నం వైష్ణవి ప్రసన్న కృష్ణ.

ఖమ్మం డివిజన్ పరిధిలో మహిళల ఆర్థిక స్వాలంబన మరియు సాధికారత లక్ష్యంగా మాజీ కార్పొరేటర్ కన్నం వైష్ణవి ప్రసన్న కృష్ణ ప్రత్యేక చొరవతో, సత్యమార్గం ఎన్.జి.ఓ సంయుక్త ఆధ్వర్యంలో కార్పొరేటర్ కార్యాలయం వద్ద నిర్వహించిన ఉచిత కుట్టు మిషన్ శిక్షణా కార్యక్రమం దిగ్విజయంగా ముగిసింది. శిక్షణ పూర్తి చేసుకున్న 38 మంది మహిళలకు స్థానిక జుబ్లీ క్లబ్ వేదికగా సర్టిఫికెట్లు పంపిణీ చేసే కార్యక్రమం ఈరోజు ఘనంగా నిర్వహించబడింది.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కేవలం డివిజన్ పరిధిలో రోడ్లు, డ్రైనేజీల వంటి భౌతిక అభివృద్ధి మాత్రమే కాకుండా, ప్రతి ఇల్లూ ఆర్థికంగా స్థిరపడాలనే సంకల్పంతో ఈ ఉచిత శిక్షణా శిబిరాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకున్నప్పుడే కుటుంబాలు ఆనందంగా ఉంటాయన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన “ఇందిరమ్మ కుట్టు మిషన్ పథకం” ద్వారా, ఈ శిక్షణ పూర్తి చేసుకున్న అర్హులైన పేద మహిళలందరికీ ఉచితంగా కుట్టు మిషన్లు అందేలా తాము ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటామని మహిళలకు భరోసా ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో సత్యమార్గం ఎన్.జి.ఓ వ్యవస్థాపకురాలు శ్రీలక్ష్మి మాట్లాడుతూ... లాభాపేక్ష లేకుండా మహిళల్లో దాగి ఉన్న నైపుణ్యాలను వెలికితీసి, వారిని సొంత కాళ్లపై నిలబెట్టేందుకు తమ సంస్థ నిరంతరం కృషి చేస్తోందని, ఈ బ్యాచ్ మహిళలు ఎంతో క్రమశిక్షణతో శిక్షణ పూర్తి చేసుకున్నారని అభినందించారు.

ఈ సర్టిఫికెట్ల పంపిణీ మహోత్సవంలో కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు షేక్ రాజీ పాల్గొని మాట్లాడారు. మహిళల సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని, భవిష్యత్తులో డివిజన్ పరిధిలో మరిన్ని ఉపాధి కార్యక్రమాలు చేపడతామని అన్నారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు ఎమ్మె రామకృష్ణ, రమేష్, మణికంఠ, నాగేశ్వరరావు, రమేష్ తదితరులు పాల్గొని శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలను అభినందించారు. అనంతరం శిక్షణ విజయవంతంగా పూర్తి చేసుకున్న 38 మంది మహిళలకు అతిథుల చేతుల మీదుగా సర్టిఫికెట్లను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ మహిళలు, సత్యమార్గం ఎన్.జి.ఓ ప్రతినిధులు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆధునిక హంగులతో కొత్త బస్టాండ్లు

**సమస్యల పరిష్కారానికి పక్కా ప్రణాళిక**
**ప్రయాణికులకు మెరుగైన వసతులు**
**నియోజకవర్గ నిధుల నుంచి రూ.5 కోట్లు మంజూరు చేస్తున్నా**
**త్వరితగతిన టెండర్ల ప్రక్రియ పూర్తి**
**ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు**





**భద్రాద్రి కొత్తగూడెం, సెప్టెంబర్ 5 (భద్రాద్రిన్యూస్) :**

ఎన్నో ఏళ్లుగా సమస్యలతో సతమతమవుతున్న బస్టాండ్లను అత్యాధునిక హంగులతో తీర్చిదిద్ది, ప్రయాణికులకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించడమే లక్ష్యంగా సాగుతున్నామని కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. శనివారం రాత్రి ఆర్టీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రాజశేఖర్‌తో కలిసి ఆయన కొత్తగూడెం బస్టాండ్‌ను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా బస్టాండ్‌లో నెలకొన్న అధ్వాన పరిస్థితులను, వర్షాకాలంలో ప్రయాణికులు పడుతున్న తీవ్ర ఇబ్బందులను ఉన్నతాధికారులకు కూనంనేని స్వయంగా వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని నూతన భవన నిర్మాణం కోసం తన నియోజకవర్గ అభివృద్ధి నిధుల (సీడీఎఫ్) నుంచి తక్షణమే రూ.5 కోట్లు కేటాయిస్తున్నట్లు ప్రకటించారు. కొత్తగూడెం బస్టాండ్ సమగ్ర ఆధునికీకరణకు రూ.20 కోట్లు, పాల్వంచ బస్టాండ్‌ను నూతనంగా నిర్మించేందుకు మరో రూ.10 కోట్లతో సమగ్ర ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు వెల్లడించారు. ఆర్టీసీ నిధులు సైతం జోడించి దాదాపు రూ.30 కోట్ల వ్యయంతో ఈ రెండు బస్టాండ్లను మోడ్రన్ హంగులతో పునర్నిర్మించేందుకు కసరత్తు వేగవంతం చేశామని తెలిపారు. అధికారులు ఎలాంటి జాప్యం లేకుండా పనులకు సంబంధించిన టెండర్ల ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేసి గ్రౌండింగ్ చేయాలని ఆదేశించారు. సుదూర ప్రాంతాల నుంచి నిత్యం రాకపోకలు సాగించే వేలాది మంది ప్రయాణికులకు సకల సదుపాయాలు అందేలా పనుల్లో అత్యున్నత నాణ్యతా ప్రమాణాలు పాటించాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రాజశేఖర్, ఆర్టీసీ కార్మిక సంఘం నాయకులు కందుల భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# సంభాని నగర్ ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా టీచర్స్ డే



**ఖమ్మం ప్రతినిధి , సెప్టెంబర్ 5 (భద్రాద్రిన్యూస్):-**

స్థానిక ముస్తఫా నగర్ లోని సంబానీనగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. జోయాలుకాస్ షోరూమ్ ఆధ్వర్యంలో పాఠశాల ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. జోయాలుకాస్ సంస్థ మేనేజర్ సంతోష్ , మాజీ సైనిక ఉద్యోగి ఎస్ ఎం అరుణ్ , శాంతినగర్ హైస్కూల్ హెడ్మాస్టర్ చల్లగాని కృపాబాలానందం చేతుల మీదుగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు గౌరీ, ఉపాధ్యాయులు సూర్యకుమారి, మీనా, పర్వీన్, ఉష లను శాలువాలు, జ్ఞాపికలు, ప్రశంసా పత్రాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జోయాలుకాస్ సంస్థ మేనేజర్ సంతోష్, విశాల్, సిబ్బంది పాల్గొన్నారు.

# వెల్నెస్ కేంద్రాలకే పరిమితం చేయొద్దు

**అన్ని నెట్‌వర్క్ కార్పొరేట్ ఆసుపత్రుల్లో ఓపీ సేవలు కొనసాగించాలి**

**ఖమ్మం ప్రతినిధి, సెప్టెంబర్ 5 (భద్రాద్రి న్యూస్):**
ఈహెచ్‌ఎస్ (ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్) అమలు పేరుతో అధికారులు తీసుకొస్తున్న కొత్త నిబంధనలు పెన్షనర్లకు కొత్త సమస్యలు సృష్టిస్తున్నాయని రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం (ఎస్‌జిపిఏటీ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.వి. నర్సింగరావు అన్నారు. శనివారం హైదరాబాద్‌లోని సంఘం క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర కమిటీ సభ్యులతో సమావేశమై ఈహెచ్‌ఎస్ అమలు, డిజిటల్ హెల్త్ కార్డుల కోసం పెన్షనర్లు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిమ్స్‌తో పాటు అన్ని నెట్‌వర్క్ కార్పొరేట్ ఆసుపత్రుల్లో ఔట్ పేషెంట్ (ఓపీ) సేవలు కొనసాగించేలా ప్రభుత్వం, ట్రస్టు కమిటీ తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఓపీ సేవలు అందుబాటులో లేకపోతే వయోవృద్ధులైన పెన్షనర్లు, క్రమం తప్పకుండా డయాలసిస్ చేయించుకోవాల్సిన పెన్షనర్లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటారని ఆవేదన వ్యక్తం చేశారు. పెన్షనర్ల నుంచి క్రమం తప్పకుండా కాంట్రిబ్యూషన్ వసూలు చేస్తూ, వారికి అవసరమైన వైద్య సేవలు అందించకపోవడం సమర్థనీయం కాదన్నారు. ఆరోగ్య భద్రత కల్పించాల్సిన ఈహెచ్‌ఎస్ పథకం పెన్షనర్లకు ఆర్థిక, మానసిక భారంగా మారకూడదని పేర్కొన్నారు. ప్రభుత్వం, ఉన్నతాధికారులు వెంటనే స్పందించి దిద్దుబాటు చర్యలు చేపట్టాలని కోరారు. వెల్‌నెస్ కేంద్రాల్లో వసతులు మెరుగుపర్చాలి సంఘం రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి వెలిశోజు రామ మనోహర్ మాట్లాడుతూ వెల్‌నెస్ కేంద్రాల్లో సరైన మందులు, అవసరమైన



పరికరాలు అందుబాటులో లేవని, నిష్ణాతులైన వైద్యుల నియామకం కూడా జరగలేదని అన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో పెన్షనర్లు కేవలం వెల్‌నెస్ కేంద్రాలపై ఆధారపడటం సాధ్యం కాదని పేర్కొన్నారు. నాలుగు నెలలుగా కాంట్రిబ్యూషన్ క్రమం తప్పకుండా వసూలు చేస్తున్నప్పటికీ సమస్యల పరిష్కారంపై ప్రభుత్వం, ట్రస్టు సభ్యులు దృష్టి పెట్టకపోవడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని తెలిపారు. డిజిటల్ హెల్త్ కార్డుల జారీలో ఇబ్బందులు తొలగించాలి రాష్ట్ర ఆర్థిక కార్యదర్శి బైరి నర్సయ్య మాట్లాడుతూ రోజుకో కొత్త నిబంధన విధిస్తూ హెల్త్ కార్డుల జారీ ప్రక్రియలో పెన్షనర్లకు ఇబ్బందులు కలిగిస్తున్నారని అన్నారు. పాత హెల్త్ కార్డుల్లోని సమాచారాన్ని సేకరించి ట్రస్టు లేదా ప్రభుత్వమే నేరుగా కొత్త డిజిటల్ హెల్త్ కార్డులను అందించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈహెచ్‌ఎస్ అమలులో ఆప్షన్ సౌకర్యం కల్పించాలని, పథకంలో చేరేందుకు ఆసక్తి ఉన్నవారికే అవకాశం కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సూర్యనారాయణ, ఆనంద్ గౌడ్ తదితర రాష్ట్ర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# రెజోనెన్స్ శ్రీనివాస నగర్ లో ఘనంగా గురుపూజోత్సవ వేడుకలు



**ఖమ్మం ప్రతినిధి, సెప్టెంబర్ 5 (భద్రాద్రిన్యూస్ ):-**
ఖమ్మం శ్రీనివాస నగర్ లో గల పాఠశాలలో చాలా ఘనంగా గురుపూజోత్సవ వేడుకలు ఎంతో ఉత్సాహంతో జరుపుకున్నారు. ఈ రోజు మా పాఠశాలలో స్కూల్ సెల్ఫ్ గవర్నమెంట్ డే ను ఘనంగా నిర్వహించాము. ప్రతి సంవత్సరం టీచర్స్ డే సందర్భంగా నిర్వహించే ఈ కార్యక్రమంలో విద్యార్థులు గురువుల స్థానంలో పాటలు బోదిశీచడం, పాఠశాల పరిపాలన భాద్యతలు చేపటడం జరుగుతుంది. ప్రారంభ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు. జాతియగితంతో ప్రారంభమైన ఈ వేడుకలో విద్యార్థులు ప్రిన్సిపాల్, టీచర్లు, క్లాసు ఇంచార్జులు, ఏ ఓ ల వంటి భాద్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల డైరెక్టర్ ఆర్ వి నాగేంద్ర కుమార్, నీలిమ మాట్లాడుతూ ...విద్యార్థులు నాయకత్వం లక్షణాలు, సమయ పాలనా, క్రమ శిక్షణ భాద్యత భావం వంటి విలువలను అభ్యసించాలని తెలియజేసారు. ఇలా పాఠశాలలో ఒక ప్రత్యేక వాతావరణం నెలకొన్నది అని సంతోషం వ్యక్త్యం చేసారు. అదేవిధంగా ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థులో ఆత్మవిశ్వాసాన్ని పెంచి భవిష్యత్తులో బాధ్యతయుత మైన పౌరుడుగా ఎదగడానికి దోహదపడతాయని విద్యార్థులకు తెలియజేసారు. చివరగా అందరు కలిసి గురువులందరికీ కృతజ్ఞతలు తెలుపుతూ కార్యక్రమాన్ని విజయవంతం చేసారు. ఈ కార్యక్రమంలో పాఠశాల, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థులు వేడుకను ఘనంగా జరుపుకున్నారు.

# సర్వజ్ఞ స్కూల్‌లో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు





**ఖమ్మం ప్రతినిధి,సెప్టెంబర్ 5 (భద్రాద్రిన్యూస్):**
సర్వజ్ఞ పాఠశాల ప్రాంగణంలో "ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను అత్యంత వైభవంగా, ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించారు. భారత మాజీ రాష్ట్రపతి, మహోన్నత తత్వవేత్త డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన పాఠశాల ఛైర్మన్ శ్రీ ఆర్.వి. నాగేంద్ర కుమార్ మరియు డైరెక్టర్ శ్రీమతి కె. నీలిమ జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశాల ఛైర్మన్ ఆర్.వి. నాగేంద్ర కుమార్ మాట్లాడుతూ "సమాజ నిర్మాణంలో, విద్యార్థులను భావి భారత ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమైనది. అక్షర జ్ఞానంతో పాటు నైతిక విలువలను, క్రమశిక్షణను బోధించే గురువులను గౌరవించడం మనందరి బాధ్యత. సర్వజ్ఞ స్కూల్ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తూ, వారిని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతున్న ఉపాధ్యాయ బృందానికి నా హృదయపూర్వక శుభాకాంక్షలు" అని తెలిపారు.పాఠశాల డైరెక్టర్ కె. నీలిమ గారు మాట్లాడుతూ "విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాది వేసేది ఉపాధ్యాయులే. గురువులు చూపించే మార్గంలో పయనించి విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలి. ఉపాధ్యాయుల అంకితభావం, శ్రమకు మేము ఎల్లప్పుడూ గుర్తింపునిస్తూ, వారికి అండగా ఉంటాం" అని పేర్కొన్నారు. ఈ వేడుకల్లో భాగంగా విద్యార్థులు ఉపాధ్యాయుల పాత్రలను పోషించి అలరించారు. అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు, విద్యార్థుల నృత్య రూపకాలు అందరినీ ఆకట్టుకున్నాయి. పాఠశాల యాజమాన్యం తరఫున ఉపాధ్యాయులందరినీ శాలువాలు, జ్ఞాపికలతో ఘనంగా సన్మానించి, బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, నాన్-టీచింగ్ సిబ్బంది మరియు విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో ఉత్సాహంగా స్వయంపాలన దినోత్సవం

**విద్యార్థులే ఉపాధ్యాయులుగా పాఠాల బోధన**






**ఖమ్మం ప్రతినిధి ,సెప్టెంబర్ 5 (భద్రాద్రిన్యూస్):-**
స్థానిక స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో స్వయంపాలన దినోత్సవంను జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా శనివారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తరగతులు బోధించడం ప్రత్యేకతను సంతరించుకుంది. ప్రత్యేక వస్త్రధారణలో డిఈఓ గా, హెడ్మాస్టర్ గా పలు సబ్జెక్టుల ఉపాధ్యాయులుగా, పిఈటిలుగా,అటెండర్ గా వ్యవహరించి విద్యార్థులకు పాఠాలను బోధించారు. తొలుత సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణ చైతన్య పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణ చైతన్య మాట్లాడుతూ పాఠశాలలో ఉపాధ్యాయుల పనితీరును తెలుసుకోవడానికి స్వయంపాలన దినోత్సవం నిర్వహించామన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులను అన్ని రంగాలలో తీర్చిదిద్దడానికి నిరంతరం కృషి చేస్తున్న తీరును స్వయంపాలన దినోత్సవం ద్వారా తెలియజేశామన్నారు. సర్వేపల్లి రాధాకృష్ణన్ గురువుగా విద్యార్థులను తీర్చిదిద్ది, భారత రెండవ రాష్ట్రపతిగా విధులు నిర్వహించి అందరికీ ఆదర్శప్రాయంగా నిలిచారని తెలియజేశారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయులందరినీ పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణ చైతన్య ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య,ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు,విద్యార్థులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# రెజొనెన్స్ ఇన్ఫో పాఠశాలలో (వి.డి.ఓస్ కాలనీ) గురుపూజోత్సవం

**ఖమ్మం ప్రతినిధి, సెప్టెంబర్ 5 (భద్రాద్రిన్యూస్ ):-**
ప్రముఖ తత్వవేత్త, ద్వితీయ రాష్ట్రపతి శ్రీ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి అయిన టీచర్స్ డేని స్థానిక వి.డి.వోస్ కాలనీలోని రెజొనెన్స్ ఇన్ఫో పాఠశాలలో జరుపుకొన్నారు. పలువురు చిన్నారులు ఉపాధ్యాయులుగా పాఠాలు భోధించారు. పవిత్రమైన ఉపాధ్యాయ వృత్తి ఎంత బాధ్యతగలదో తద్వారా వారు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ నీలిమ, ఆర్.వి. నాగేంద్రకుమార్గారు, శ్రీధర్రావు డా. సర్వేపల్లి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆర్.వి. నాగేంద్రకుమార్ మాట్లాడుతూ సంస్కృతి, సంప్రదాయాలలో గురువుకు అత్యున్నత స్థానం ఉందని తెలిపారు. గొప్పతత్వవేత్తగా పేరుపొంది భారత ప్రథమ పౌరుడిగా బాధ్యతలు పొందిన శ్రీ సర్వేవల్లి మనదేశంలోనే కాదు ప్రపంచదేశాలలో కూడా తన ప్రతిభను చాటి, భారతదేశం గొప్పతనాన్ని ప్రపంచానికి తెలియజేశాడని, అన్నింటికంటే ఆయన ఒక మంచి ఉపాధ్యాయుడని గుర్తుచేశారు. డైరెక్టర్ నీలిమ మాట్లాడుతూ ఆదికాలం నుండి ఆధునిక కాలం వరకు ఉపాధ్యాయుని పట్ల గౌరవం పెరుగుతూనే ఉందనీ, కావున గురుతర బాధ్యతగా ప్రతి ఉపాధ్యాయుడు తమ బాధ్యతను నిస్వార్ధంగా నిర్వర్తించాలనీ మరియు ప్రతీ విద్యార్థి తమ జీవితానికి మార్గదర్శకుడైన తమ గురువును మరువరాదని, గురువు పట్ల ఎంతో భక్తి శ్రద్ధలతో మెలగాలని ఈ సందర్భంగా చిన్నారులకు సందేశమిచ్చారు.డైరక్టర్ శ్రీధర్ రావు మాట్లాడుతూ ఉపాధ్యాయులు బోధించడమే కాదు ఏది మంచి మార్గం, ఏది చెడు వంటి విషయాలను చెప్పి సమాజంలో మంచి వ్యక్తులుగా మార్చడానికి ప్రయత్నిస్తారని విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్, ప్రిన్సిపాల్ టి. గోపల క్రిష్ణ, ఉపాధ్యాయులు మరియు ఉపాధ్యేతర సిబ్బంది పాల్గోన్నారు.

# ఖమ్మంలో కదం తొక్కిన బీఆర్ఎస్ యువత



పాల్గొన్న మాజీ ఎంపీ నామ, మాజీ మంత్రి పువ్వాడ

ఖమ్మంలో హోరెత్తిన బీఆర్ఎస్ యువత పోరుబాట

బీఆర్ఎస్ యువత పోరుబాట కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎంపీ నామ, మాజీ మంత్రి పువ్వాడ

ఖమ్మం, మధిర నియోజకవర్గాల్లో జరిగిన బీఆర్ఎస్ యువత పోరుబాట కార్యక్రమాల్లో మాజీ ఎంపీ నామ

సమాజంలోని అన్ని వర్గాల వారిని మోసం చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీది...

రైతుల ఖాతాల్లో లక్ష కోట్ల రూపాయలు వేసిన ఘనత కేసీఆర్ కు దక్కుతుంది...

యువత, విద్యార్థి లోకాన్ని మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం

కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను సోషల్ మీడియా వేదికగా ప్రజల్లోకి తీసుకెళ్లాలి

జెన్ జీ యువత ఏకమై కాంగ్రెస్ ప్రభుత్వానికి గుణపాఠం చెప్పాలి

తెలంగాణ రాష్ట్ర సాధకుడు కేసీఆర్‌పై విమర్శలు అర్థరహితం

ఏడాదికి రెండు లక్షల ఉద్యోగాలు ఎందుకు ఇవ్వలేదు?

**ఖమ్మం ప్రతినిధి, సెప్టెంబర్ 5 (భద్రాద్రిన్యూస్ ):-** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చే ముందు అబద్ధపు మాటలు చెప్పి, అలవికాని హామీలు, ఆరు గ్యారెంటీలు, 420 హామీలు ఇచ్చి కేసీఆర్ గారిని ఓడించలేమని భావించి, ఢిల్లీ నుంచి రాహుల్ గాంధీని కూడా తెలంగాణకు తీసుకొచ్చి ఆయనతో సైతం చెప్పించి సమాజంలోని అన్ని వర్గాల వారిని మోసం చేసిన ఘనత తెలంగాణ కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వ వెయ్యి రోజుల పాలనపై బీఆర్ఎస్ యువత పోరుబాట కార్యక్రమంలో భాగంగా శనివారం ఖమ్మం నగరం, మధిర అసెంబ్లీ నియోజకవర్గం చింతకాని మండలం నాగులవంచలో నిర్వహించిన కార్యక్రమాల్లో మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, మాజీ జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజుతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా నామ నాగేశ్వరరావు మాట్లాడుతూ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ తెలంగాణ యువత, విద్యార్థి లోకానికి ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైందని అన్నారు. భారతదేశ చరిత్రలో ఇంత పెద్ద ఎత్తున కాంగ్రెస్‌లా ఏ ప్రభుత్వం కూడా ప్రజలను మోసం చేయలేదని పేర్కొన్నారు. ఏడాదికి రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి అధికారంలోకి రాగానే నిరుద్యోగుల పట్ల వివక్ష చూపారని విమర్శించారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు మూడేళ్ల పాలనలో ఆరు లక్షల ఉద్యోగాలు ఇవ్వాల్సి ఉందని, కానీ ఆ దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం చేసింది శూన్యమని మండిపడ్డారు. తల్లిదండ్రులు కష్టపడి తమ పిల్లలను చదివిస్తే, ఈ రోజు యువతకు ఉద్యోగాలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళలకు ప్రతి నెలా మహాలక్ష్మి పథకం కింద రూ.2,500 ఇస్తామని చెప్పి ఇవ్వలేదని, 33 నెలలకు రూ.82,500 బకాయి ఉన్నారని, దివ్యాంగులకు రూ.6,000 ఇస్తామని హామీ ఇచ్చి రూ.66,000 బకాయి ఉన్నారని అన్నారు. ఆడపిల్లలకు ఉచిత స్కూటీలు ఇస్తామని ఇచ్చిన హామీని కూడా నెరవేర్చలేదని పేర్కొన్నారు. విద్యార్థులకు రూ.12 వేల కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించకుండా రాష్ట్ర ప్రభుత్వం కాలయాపన చేస్తోందని, దీంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. వెంటనే ప్రభుత్వం స్పందించి విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేశారు. దేశంలో ఎక్కడా లేని విధంగా నేరుగా రైతుల ఖాతాల్లో లక్ష కోట్ల రూపాయలు జమ చేసిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందని, కేసీఆర్ పదేళ్ల పాలనలో రైతే రాజుగా ఉన్నారని గుర్తు చేశారు. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ రైతుబంధు, రైతుబీమా, రైతు కూలీల విషయం, పంట కొనుగోళ్లు, ఎరువుల విషయంలో తీవ్రంగా మోసం చేసిందని ఆరోపించారు. నాడు పేదింటి ఆడబిడ్డల పెళ్లిళ్ల కోసం ఇబ్బంది పడకుండా ఉండాలని కేసీఆర్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల గురించి 17వ లోక్‌సభలో మాట్లాడితే పార్లమెంట్‌లో అందరూ ఆశ్చర్యపోయారని తెలిపారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం ఈ పథకాలకు అదనంగా తులం బంగారం ఇస్తామని హామీ ఇచ్చి మాట తప్పిందని, ప్రస్తుతం ఆ పథకాలను కూడా నిర్వీర్యం చేస్తోందని విమర్శించారు. ఇటీవల జెన్ జీ యువత పార్లమెంట్ సాక్షిగా ఉద్యమం చేస్తే కేంద్రం దిగివచ్చిందని గుర్తు పెట్టుకోవాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి కూడా రానున్న రోజుల్లో యువత గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. పరిపాలన చేతకాక తెలంగాణ రాష్ట్ర సాధకుడు కేసీఆర్‌పై విమర్శలు చేయడం చాలా బాధగా అనిపిస్తోందన్నారు. స్వాతంత్ర్యం కోసం నాడు గాంధీ చేసిన పోరాటం మాదిరిగా, కాంగ్రెస్ పాలిస్తున్న సమయంలో కేసీఆర్, ఉద్యమకారులు, సకల జనుల పోరాట ఫలితమే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు సాధ్యమైందని ఆయన స్పష్టం చేశారు. తాను కూడా 15వ లోక్‌సభలో కేసీఆర్‌తో కలిసి పార్టీలకు అతీతంగా తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడిన విషయాన్ని, పార్లమెంట్‌ను స్తంభింపజేసిన సందర్భాన్ని మరోమారు ఈ సందర్భంగా గుర్తు చేశారు. అలాంటి కేసీఆర్‌పై నిజమైన తెలంగాణవాదులు ఎవరూ విమర్శలు చేయరని, కనీసం మాట కూడా అనలేరని పేర్కొన్నారు. తెలంగాణ యువత ముఖ్యంగా కాంగ్రెస్ ప్రభుత్వ వెయ్యి రోజుల పాలన వైఫల్యాలను సోషల్ మీడియా వేదికగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని, గ్రామాల్లో చర్చ పెట్టాలని పిలుపునిచ్చారు. అలాగే పార్టీ శ్రేణులు గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు.

## ఖమ్మం నగరంలో మాజీ ఎంపీ నామ, ఎంపీ వద్దిరాజు పర్యటన



**ఖమ్మం ప్రతినిధి ,సెప్టెంబర్ 5( భద్రాద్రిన్యూస్ ):** ఖమ్మం నగరంలో శనివారం సాయంత్రం బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు, బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ నేత వద్దిరాజు రవిచంద్ర పర్యటించారు. ఈ సందర్భంగా నెహ్రూనగర్‌లో నూతనంగా ప్రారంభించిన డాక్టర్ జ్యోత్స్న మెటర్నిటీ, ఫెర్టిలిటీ హాస్పిటల్‌ను వారు సందర్శించారు. ఆసుపత్రి నిర్వాహకులు డాక్టర్ శ్రీకాంత్ పెద్దినేని, డాక్టర్ జ్యోత్స్న పెద్దినేని వారికి సాదర స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని ఆపరేషన్ థియేటర్, వార్డ్ రూమ్స్, ల్యాబ్‌తో పాటు ఇతర వైద్య సదుపాయాలను పరిశీలించి, అందుబాటులో ఉన్న సేవల గురించి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఖమ్మం నగరంతో పాటు పరిసర ప్రాంతాల ప్రజలకు మెరుగైన ప్రసూతి, ఫెర్టిలిటీ వైద్య సేవలు అందుబాటులోకి రావడం అభినందనీయమన్నారు. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందిస్తూ ఆసుపత్రి మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. అనంతరం హాస్పిటల్ యాజమాన్యం పెద్దినేని క్రిష్ణమూర్తి, డాక్టర్ శ్రీకాంత్ పెద్దినేని, డాక్టర్ జ్యోత్స్న పెద్దినేని ఆధ్వర్యంలో నామ, వద్దిరాజు లను శాలువాలతో ఘనంగా సన్మానించారు.

### నూతన వధూవరులకు

### మాజీ ఎంపీ నామ ఆశీర్వాదం

టేకులపల్లి గ్రామం, ఖానాపురం హవేలీ వాస్తవ్యులు, ఖమ్మం మాజీ సుడా డైరెక్టర్ దొంగల తిరుపతిరావు ఇందిరల కుమార్తె వివాహం ఇటీవల వీరబాబుతో జరిగిన సందర్భంగా శనివారం నాడు వారి స్వగృహానికి ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు వెళ్లి నూతన వధూవరులను ఆశీర్వదించి, వారికి వివాహ శుభాకాంక్షలు తెలిపారు.

### చింతల లింగయ్య కుటుంబానికి మాజీ నామ పరామర్శ



తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత చింతల లింగయ్య ఇటీవల పరమపదించిన నేపథ్యంలో శనివారం నాడు వారి స్వగృహానికి నామ వెళ్లి అక్కడ ఏర్పాటు చేసిన ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆయనతో తనకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పిస్తూ, వారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. లింగయ్య ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు.

## కొల్లి ఫౌండేషన్ మండల ఇన్‌చార్జీలుగా కవిత, కృష్ణవేణి

మహిళల సమస్యలు, సాధికారత, సంక్షేమం కోసం ప్రత్యేకంగా కృషి



**లక్ష్మీదేవిపల్లి,సెప్టెంబర్ 5 (భద్రాద్రిన్యూస్ ):-** :లక్ష్మీదేవిపల్లి మండలంలో మహిళల సమస్యల పరిష్కారం, మహిళా సాధికారత, సంక్షేమ కార్యక్రమాల అమలుకు కృషి చేసేందుకు కొల్లి ఫౌండేషన్ మండల ఇన్‌చార్జీలుగా కె. కవిత, జె. కృష్ణవేణిలను నియమించింది. ఈ సందర్భంగా కొల్లి ఫౌండేషన్ చైర్‌పర్సన్ కల్పనా చౌదరి వారి చేతుల మీదుగా కవిత, కృష్ణవేణిలకు నియామక పత్రాలను అందజేశారు. మహిళలకు విద్య, ఉపాధి, స్వయం ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించి, అవసరమైన సహాయ సహకారాలు అందించాలని కల్పనా చౌదరి సూచించారు. మండలంలోని మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో పాటు మహిళల హక్కులు, అవకాశాలపై అవగాహన కల్పించాలని ఆమె తెలిపారు. మహిళలు ఆర్థికంగా, సామాజికంగా స్వావలంబన సాధించేలా ఫౌండేషన్ తరఫున నిరంతరం కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా కవిత, కృష్ణవేణి మాట్లాడుతూ.. తమపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన కొల్లి ఫౌండేషన్ చైర్‌పర్సన్ కల్పనా చౌదరికి కృతజ్ఞతలు తెలిపారు. మహిళల అభ్యున్నతి, ఆత్మగౌరవం, స్వావలంబన కోసం అంకితభావంతో పనిచేస్తామని వారు పేర్కొన్నారు.

# భద్రాద్రిలో బహుముఖ ప్రజ్ఞాశాలులకు ఘన సన్మానం...







**భద్రాద్రి న్యూస్ భద్రాచలం :**

జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం సాయంత్రం స్థానిక మండల విద్యా వనరుల కేంద్రంలో 8 మంది బహుముఖ ప్రజ్ఞాశాలులైన ఉత్తమ ఉపాధ్యాయులను మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో ఘన సన్మానం నిర్వహించినట్లుగా మండల విద్యాశాఖ అధికారి బెక్కంటి శ్రీనివాస్ రావు తెలిపారు. వృత్తిపరంగా ప్రవృత్తి పరంగా, ఉపాధ్యాయ వృత్తిలో అంకిత భావంతో పనిచేసి పలువురు బలహీన బడుగు వర్గాల పిల్లలకు ఆశాజ్యోతి గా నిలిచిన ఉపాధ్యాయులను అన్ని ఉపాధ్యాయ సంఘాల సమన్వయంతో మండల స్థాయిలో ఎంపిక చేసి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులతో, శాలువాలు కప్పి, పూల గుచ్చాలు అందించి, మెమెంటోలు ఇచ్చి, మెడల్ ప్రధానం చేసి ఘన సన్మానాన్ని ఘనంగా నిర్వహించారు.

**ఘన సన్మానాన్ని పొందిన మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులు వీరే...**

బీవీ రత్నకుమారి, స్కూ బైలాజికల్ సైన్స్, జిల్లా పరిషత్ బాలిక ఉన్నత పాఠశాల భద్రాచలం, కే పుష్ప, స్కూ ఫిజికల్ సైన్స్, జిల్లా పరిషత్ బాలికొన్నత పాఠశాల, భద్రాచలం, పి నాగమణి, స్కూ సోషల్ స్టడీస్, గవర్నమెంట్ హై స్కూల్ భద్రాచలం, బి జయబాబు, స్కూ బయోలాజికల్ సైన్స్, గవర్నమెంట్ హై స్కూల్ భద్రాచలం, ఎస్ ఎన్ వి అరుణ కుమారి, స+ు, ఎంపీపీ ఎస్ లంబాడి కాలనీ, ఎస్ శ్రీదేవి, స+ు, ఎంపీపీ ఎస్ రెవిన్యూ కాలనీ, జి తిరుమల కుమారి, SGT, ఎంపీపీ ఎస్ తాతగుడి సెంటర్. ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి బెక్కంటి శ్రీనివాసరావు మాట్లాడుతూ అవార్డు తీసుకున్న ప్రతి ఉపాధ్యాయుడు మరింత కష్టపడి విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఇవ్వాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల ఫోగ్రామ్ కన్వీనర్ గా పనిచేసిన రాజ శ్రీనివాస్ ప్రసంగిస్తూ మండలంలో కష్టపడి అంకిత భావంతో అన్ని రకాలుగా స్వచ్ఛందంగా పనిచేసిన ఉపాధ్యాయులకు నేడు మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం రావడం తమకెంతో ఆనందంగా ఉందని వారి సేవలు భవిష్యత్తులో మరింతగా మెరుగుపరుచుకోవాలని వారికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు కాంప్లెక్స్ ఉపాధ్యాయులు ఆయన జాన్సన్ మాట్లాడుతూ మండల స్థాయిలో గుణాత్మక విద్యను పెంపొందించడానికి కృషిచేసిన ఉపాధ్యాయులను గుర్తించి చక్కటి సన్మానం నిర్వహించినందుకు మండల విద్యాశాఖ అధికారి కి అభినందనలు తెలియజేస్తూ ఉపాధ్యాయులు అందరూ అంకితభావంతో పనిచేయడం ద్వారా మండలాన్ని జిల్లా స్థాయిలో ప్రథమ స్థానంలో ఉంచాలని కోరినారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి ఎస్ విజయ్ కుమార్, పిఆర్టియు మండల ప్రధాన కార్యదర్శి టి రామకృష్ణ, ఏటీఎఫ్ జిల్లా అధ్యక్షులు జయ బాబు, సన్మాన గ్రహీతలు, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఎం ఆర్ సి సిబ్బంది, మండలంలోని ఉన్నత మరియు మండల పరిషత్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# శ్రీవెంకటేశ్వర స్వామి ఆలయంలో ఘనంగా అన్నప్రసాద వితరణ





**వందల సంఖ్యలో తరలివచ్చిన భక్తజనం**

**వెంకటాపురం భద్రాద్రి న్యూస్**

ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయం లో ప్రతి శనివారం భక్తుల సహకారంతో నిర్వహిస్తున్న అన్నప్రసాద వితరణ కార్యక్రమం శనివారం ఘనంగా జరిగింది. మండల కేంద్రానికి చెందిన ప్రముఖ వ్యాపారి, అయ్యప్ప ఫెర్టిలైజర్స్ యజమాని ధనపనేని వెంకటేశ్వర రావు కుటుంబం అన్నప్రసాద వితరణ చేపట్టింది. శ్రీ పద్మావతి అలివేలు మంగ శ్రీ వెంకటేశ్వర స్వామి సేవా సమితి కమిటీ ఆధ్వర్యంలో వంటలు సిద్ధం చేసి, స్వామివారికి నైవేద్యంగా సమర్పించిన అనంతరం భక్తులకు అన్నప్రసాదాన్ని వితరణ చేశారు. ఈ సందర్భంగా సేవా సమితి అధ్యక్షులు వెల్పూరి శ్రీనివాసరావు గుప్తా, కార్యదర్శి పుల్లగుమ్మి జగన్మోహన్రావు (బాలాజీ), ఉపాధ్యక్షులు పాలడుగు రాంబాబు గుప్తా, సేవా సమితి సోదరీమణులు పాల్గొన్నారు. అన్నదాత కుటుంబ సభ్యులకు 'అన్నదాత సుఖీభవ' అంటూ ఆశీర్వచనాలు అందించారు. కార్యక్రమానికి వందల సంఖ్యలో భక్తులు తరలివచ్చి అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ధనపనేని వెంకటేశ్వర్లు, శైలజ దంపతులతో పాటు వారి కుమారుడు, కోడలు, మనవడు శివకుమార్, తరుణిక, ధ్రువిక్, అన్నదాత తల్లి జయలక్ష్మి తదితరులు పాల్గొని సేవలందించారు.

భద్రాద్రి న్యూస్

ఆదివారం 6, సెప్టెంబర్, 2026

# వెంకటాపురం మండలంలో ఘనంగా ఉట్ల పండుగ వేడుకలు

**వెంకటాపురం భద్రాద్రి న్యూస్**

శ్రీకృష్ణ జన్మాష్టమిని పురస్కరించుకొని గణపురం మండల కేంద్రంలో శనివారం ఉట్ల పండుగ వేడుకలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. మహిళలు కోలాటం ఆడుతూ ఊరేగింపుగా శ్రీ పద్మావతి అలివేలు మంగ శ్రీవెంకటేశ్వర స్వామి దేవాలయానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఆనంద్ చార్యులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శ్రీ పద్మావతి అలివేలు మంగమ్మ వెంకటేశ్వర స్వామి ఉత్సవమూర్తులతో ఊరేగింపు నిర్వహించగా, ఉన్న యువకులు, చిన్నారులు ఉట్లు కొడుతూ అందరినీ అలరించారు. స్వామివారికి భక్తులు మంగళహారతులతో ఘన స్వాగతం పలికారు. ఉట్ల పండుగ సందర్భంగా వెంకటాపురం లో ఆధ్యాత్మిక సందడి నెలకొంది. అనంతరం పురవీధుల్లో కూడా కార్యక్రమం ఘనంగా జరిగిందిఈ కార్యక్రమంలో శ్రీ పద్మావతి అలవేలుమంగ వెంకటేశ్వర స్వామి భజన మండలి భక్త బృందం సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.













